నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement
06.
18 అక్టోబర్ 2023
పేజీలు 8

### హూష్ హై స్పీడ్ రైలు

ఆగ్నేయాసియాలో మొట్టమొదటి హై స్పీడ్ రైలు 'హూష్'ను ఇండోనేషియాలో అధ్యక్షుడు జోకో విడోడో అక్టోబర్ 2న ప్రారంభించారు. దీన్ని 7.3 బిలియన్ డాలర్ల ప్రాజెక్టులో చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో భాగంగా రూపొందించారు. ఈ రైలు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణిస్తుంది. ఇది జకార్త, బాండుంగ్ మధ్య నడుస్తుంది. ఈ ప్రాజెక్టును 2015లో మొదలుపెట్టగా 2019లో పూర్తికావాల్సి ఉండగా, కొవిడ్, భూసేకరణ తదితర కారణాల వల్ల ఆలస్యమయ్యింది.

# Scholarships

**Scholarship Name :** **The Tata Capital Pankh Scholarship Programme**

**Description**: An initiative of Tata Capital Limited aimed at providing financial support to students belonging to economically weaker sections of the society to help them fulfil their academic dreams.

**Eligibility:** Indian students who are currently studying in Classes 11, 12 general graduation (B.Com., B.Sc., B.A., etc.), diploma and polytechnic courses at recognized institutions are eligible. Applicants must have scored at least 60% marks in the preceding class. The annual family income of the applicants from all sources must be less than or equal to INR 2.5 lakh.

**Prizes & Rewards:** Up to 80% of tuition fees or an amount ranging from INR 10,000 to INR 12,000 (whichever is less)

**Last Date to Apply:** 15-11-2023

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/TCPS23

**Scholarship Name :** **Swami Dayanand Education Foundation Merit-cum-Means Scholarship 2023-24**

**Description**: Swami Dayanand Education Foundation Merit-cum-Means Scholarship 2023-24 is an initiative of Swami Dayanand Education Foundation (NGO) to provide financial assistance to students pursuing professional courses including Engineering, Medical, Architecture, etc, and other undergraduate courses from government or private institutes in India.

**Eligibility:** Open for applicants pursuing professional courses including Engineering, Medical, Architecture, etc. and other undergraduate courses in government or private Institutes in India. The applicants must have secured a minimum of CGPA 7.5/75% or above marks in Class 12. The applicants must have an annual income of less than INR 6 lakh.

**Prizes & Rewards:** Up to INR 50,000 per annum

**Last Date to Apply:** 31-10-2023

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/SDM9

**Scholarship Name :** **HDFC Bank Parivartan's ECSS Programme 2023-24**

**Description**: HDFC Bank invites applications from students studying in Class 1 to postgraduation level. The scholarship supports meritorious and needy students belonging to underprivileged sections of society

**Eligibility:** The scholarship is open for Indian nationals only. The students must be studying in Class 1 to 12, diploma, ITI, polytechnic, undergraduate or postgraduate (including general and professional) courses. The applicants must have passed their previous qualifying examination with at least 55% marks and their annual family income must be less than or equal to INR 2.5 Lakh. Preference will be given to those applicants who are facing personal or family crises that have occurred during the past three years due to which they are unable to continue bearing the cost of education and are at risk of dropping out.

**Prizes & Rewards:** Up to INR 75,000

**Last Date to Apply:** 31-12-2023

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/HDFC44

**5వ పేజీ తరువాయి**

- ఇక్కడ ప్రార్థనలకు ముస్లింలకు అనుమతించినట్లుగా.. యూదులు, క్రైస్తవులను అనుమతించరు. వారు కేవలం ఈ స్థలాన్ని సందర్శించి వెళ్లడానికి మాత్రమే అనుమతి ఉంది. అల్-అఖ్సా ప్రాంగణంలో ప్రార్థనలకు అనుమతుల్లో ముస్లిమేతరులపై వివక్ష చూపుతున్నారంటూ.. చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది. ఇజ్రాయెల్‌లోని అనేక యూదు మతసంస్థలు.. తమకూ ప్రార్థనలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాయి. దీంతో అల్-అఖ్సా ప్రాంగణంలో.. ఇజ్రాయోల్ బలగాలతో పాలస్తీనీయులు గొడవకు దిగి ఘర్షణలు జరిగాయి. కొద్దిరోజుల కిందట ఇజ్రాయెల్ భద్రతా దళాల సాయంతో యూదు అతివాదులు భారీ సంఖ్యలో.. అల్-అఖ్సా ప్రాంగణంలోకి అడుగుపెట్టారు. ఫలితంగా ఘర్షణ ముదిరి హమాస్ దాడులకు దారి తీసింది.

### ఇజ్రాయెల్—పాలస్తీనా దాడుల్లో ప్రధాన ఘటనలు

- 2005లో గాజాస్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణ తర్వాత చాలా ఘటనలు ఈ ప్రాంతాల మధ్య జరిగాయి. అందులో ముఖ్యమైనవి..
- **2006 జనవరి 25:** పాలస్తీనా చట్టసభ సభ్యుల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను హమాస్ గెలుచుకుంది. ఇజ్రాయెల్‌ను గుర్తించడానికి, హింసను విడిచి పెట్టడానికి హమాస్ నిరాకరించడంతో పాలస్తీనాకు ఆర్థిక సాయాన్ని ఇజ్రాయెల్, అమెరికా నిలిపివేశాయి.
- **2007 జూన్ 14:** గాజాను హమాస్ స్వాధీనపరచు కోవడం జరిగింది.
- **2008 డిసెంబరు 27:** పాలస్తీనా సేనలు తమ పైకి రాకెట్ దాడులకు దిగడంతో ఇజ్రాయెల్ భీకర పోరుకు తెరతీసింది. 22 రోజులకు పైగా ఇది కొనసాగింది. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేలోగా దాదాపు 1,400 మంది పాలస్తీనా పౌరులు, 13 మంది ఇజ్రాయెల్ వాసులు ప్రాణాలు కోల్పోయారు.
- 2012 నవంబర్ 14: హమాస్ సైనికాధిపతి అహ్మద్ జబారీని ఇజ్రాయెల్ హతమార్చింది.
- **2014 జులై-ఆగస్టు:** ఇజ్రాయెల్‌కు చెందిన కొంతమంది యువకులను హమాస్ ఆపహరించుకుపోయి హత్య చేయడంతో ఉద్రిక్తత తలెత్తింది. కొన్ని వారాల పాటు ముమ్మరంగా యుద్ధం కొనసాగింది. గాజాలో 2100 మంది పాలస్తీనావాసులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ వాసులు, సైనికులు కూడా చనిపోయారు.
- **2018 మార్చి:** గాజా కంచె ఉన్న సరిహద్దు వద్ద పాలస్తీనా నిరసనలు చేయడంతో వారిని నిలువరించేందుకు ఇజ్రాయెల్ సేనలు కాల్పులు జరిపింది. కొన్ని నెలలు కొనసాగిన ఘర్షణల్లో వందల మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు.
- **2023 ఫిబ్రవరి 2**: పాలస్తీనా వేసిన ఒక రాకెట్‌ను ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థ నిలువరించింది. ఎదురుదాడిలో 'హమాస్'లకు చెందిన ఒక రసాయన కర్మాగారంపై ఇజ్రాయెల్ జెట్లు దాడి జరిపాయి. ఆయుధాల తయారీ క్షేత్రం పైనా విరుచుకుపడ్డాయి.
- **2023 మే 13:** అయిదు రోజుల ముమ్మరపోరు తర్వాత ఇజ్రాయెల్, గాజా తీవ్రవాదుల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం చోటు చేసుకుంది.
- 2023 సెప్టెంబరు 26: హమాస్ సైనిక శిబిరంపై ఇజ్రాయెల్ సైనికులు డ్రోన్ల దాడి జరిపారు. గాజా నుంచి ఎరేజ్ వద్ద సరిహద్దు దాటే మార్గాన్ని ఇజ్రాయెల్ మూసివేయడంపై పాలస్తీనావాసులు రోజూ ప్రదర్శనలు చేస్తూ వస్తున్నారు. కొంతకాలం పాటు ఉన్న ప్రశాంతత మళ్లీ కరువైంది.

### కొలిక్కి రాని సమస్యలు

- ఇజ్రాయెల్ జెరూసలేం మొత్తాన్ని తన రాజధానిగా ప్రకటించుకుంటే, పాలస్తీనియన్లు తూర్పు జెరూసలేంను తమ భవిష్యత్ రాజధానిగా ప్రకటించుకున్నారు.
- 2005లో గాజా నుంచి ఇజ్రాయెల్ సేనలు వైదొలగినప్పటికీ ఐక్యరాజ్యసమితి ఇప్పటికీ ఆ ప్రాంతాన్ని ఆక్రమిత భూభాగంగానే చూస్తోంది.



- వెస్ట్‌బ్యాంక్ ప్రాంతం ఇప్పటికీ ఇజ్రాయెల్ ఆధీనంలోనే ఉంది.
- ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య ఉద్రిక్తతలకు కేంద్రంగా తూర్పు జెరూసలేం, గాజా, వెస్ట్ బ్యాంక్ మారాయి.
- వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ అంతర్జాతీయ నిబంధనల్ని తోసిరాజని ఎన్నో అక్రమ కట్టడాలను నిర్మించింది. వాటిని తొలగించే అంశంలో వివాదం నెలకొంది.
- పాలస్తీనా శరణార్థుల భవిష్యత్‌పై ఆందోళనలతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి.
- ఇజ్రాయెల్‌తో పాటు పాలస్తీనా రాజ్యం కూడా ఏర్పడాలా? వద్దా? వెస్ట్ బ్యాంక్‌లో యూదుల నివాసాలను ఉంచాలా? లేక తొలగించాలా? పాలస్తీనా చుట్టూ పహారా కాస్తున్న ఇజ్రాయెల్.. ఇవే అక్కడి శాంతికి భంగం కలిగిస్తున్న అంశాలు.
- హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం పాలస్తీనా చుట్టూ ఇజ్రాయెల్ బిగించిన రక్షణ వలయాన్ని విమర్శించింది. 2000 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేశారు.
- ఆ సందర్భంగా, పైన చెప్పిన అంశాలే కాకుండా, ఇరు పక్షాల మధ్య రాజీ కుదరని అంశాలు ఇంకా ఉన్నాయనే విషయం స్పష్టమైంది. ఆ సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని ఎహుద్ బరాక్, పాలస్తీనా అధ్యక్షుడు యాసర్ అరాఫత్ మధ్య రాజీ కుదర్చడంలో బిల్ క్లింటన్ విఫలమయ్యారు.
- పాలస్తీనియా శరణార్థుల భవిష్యత్తు ఏమిటి? జెరూసలేంను రెండు వర్గాలు పంచుకోవాలా, వద్దా? వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెల్ సెటిల్మెంట్లు మొదలైన విషయాల్లో రెండు పక్షాల మధ్య అంగీకారం కుదరలేదు. జెరూసలేంను తమ రాజధానిగా ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. కాగా, పాలస్తీనియన్లు తూర్పు జెరూసలేంను భవిష్యత్తు పాలస్తీనా రాజ్యానికి రాజధానిగా పేర్కొన్నారు. గత 50 ఏళ్లల్లో ఇజ్రాయెల్ ఈ ప్రాంతాల్లో అనేక నివాసాలను ఏర్పాటు చేసుకుంది.
- అంతర్జాతీయ చట్టాల ప్రకారం అవన్నీ అక్రమ నివాసాలని పాలస్తీనియన్లు ఆరోపిస్తున్నారు. ఇజ్రాయెల్ ఈ ఆరోపణలను అంగీకరించదు. పాలస్తీనా శరణార్థుల సంఖ్య ఒక కోటి కంటే ఎక్కువగా ఉంటుందని పీఎల్ఓ చెబుతోంది. ఇందులో సగం మంది ఐక్యరాజ్యసమితిలో తమ పేరును నమోదు చేసుకున్నారు. ఈ శరణార్థులందరికీ తమ మాతృభూమికి తిరిగి వచ్చే హక్కు ఉందని పాలస్తీనా అంటోంది. వీరు మాతృభూమిగా చెబుతున్నది ప్రస్తుత ఇజ్రాయెల్. వీరంతా స్వదేశానికి చేరుకుంటే అక్కడ వీరి సంఖ్య పెరిగిపోయి, యూదు రాజ్యంగా ఉన్న తమ దేశ ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఇజ్రాయెల్ అంటోంది.
- పాలస్తీనాకు ఒక దేశంగా గుర్తింపు ఉందా? ఐక్యరాజ్యసమితి పాలస్తీనాను 'సభ్యత్వం లేని అబ్జర్వర్ స్టేట్' గా గుర్తిస్తుంది. అయితే, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనే హక్కు, చర్చల ద్వారా ఐక్యరాజ్యసమితి సంస్థల్లో సభ్యత్వం పొందే అవకాశం పాలస్తీనాకు ఉంది. 2011లో పాలస్తీనా ఐక్యరాజ్యసమితిలో పూర్తి సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకుంది. కానీ, అది సాకారం కాలేదు. ఐక్యరాజ్యసమితి సభ్యత్వ దేశాల్లో 70 శాతం కన్నా ఎక్కువ దేశాలు పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తాయి.
- ఏది ఏమైనా, ఈ ప్రాంతంలో శాంతికి మార్గమేమిటి? దీనికోసం ఏం చేయాలి? ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి నెలకొనాలంటే ఇజ్రాయెల్, హమాస్ సహా పాలస్తీనియన్ల సార్వభౌమత్వాన్ని అంగీకరించాలని నిపుణులు భావిస్తున్నారు. గాజా, వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేంలో ఆంక్షల విషయంలో ప్రపంచ దేశాలు చొరవ తీసుకోవాలి. శాశ్వత శాంతి కోసం ఇరు దేశాలు ఒప్పందాలను కుదుర్చుకొని, పాటించాలి. సరిహద్దులు, యూదుల సెటిల్మెంట్లు, పాలస్తీనా శరణార్థులు స్వదేశానికి తిరిగి రావడం మొదలైన అంశాలపై ఇరు పక్షాలూ ఆమోదయోగ్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకోవాలి.